

## కొల్లూరు రామచంద్రరావు

**బావి దగ్గిర శేఖరం కాలుజారి పడ్డాడు. స్నానం చేసి వస్తూం డగా పాకుడు చూసుకోక పోవడం వల్ల జరిగిం దా సంఘటన. ఎలాగో మెల్లిగా పైకిలేచి సబ్బుపెట్టె అక్కడే వదిలేసి కుంటుకుంటూ తన గదిలోకి వచ్చాడు. తలుపు వెయ్యడానికి ఓపికలేక దగ్గిరగా తోసి, మెల్లిగా కుర్చీ చేరుకున్నాడు. "అబ్బా!" అనుకుంటూ చేతిలో తువ్వాలు జారవిడిచాడు. అలాగే కుర్చీలోనే కూర్చున్నాడు. నడుం విరిగి నంత పని అయింది. ఒళ్లంతా నొప్పి**

నొప్పిగా ఉంది. ఒక్కసారి జరిగిం దంతా తలుచుకున్నాడు. బావినుంచి వస్తూ ఇంటివాళ్ల వంటింటి కిటికీ దగ్గిర ఏదో చప్పుడైతే తల ఎత్తి చూశాడు. ఇంటివా రమ్మాయి సుగుణ. తను అటే చూస్తూ నడవడం వల్ల కాలు జారింది. తను పడ్డం ఆ అమ్మాయి చూసింది. ఛీ! ఎంత అవ మానం! ఒక అమ్మాయి ఎదుట తను కాలుజారి పడ్డాడు. అసలే ఆ అమ్మాయి చాలా అందమైనది. పైగా తన అసమర్థత చూసి ఎంత నవ్వుకొనుం

టుందో. అలవాడు దుర్యోధనుణ్ణి చూసి ద్రౌపది నవ్వినట్టు నవ్వుకొందా? తను దుర్యోధనుడిలా దుర్మార్గుడు కాదే! మరెలా నవ్వుకొని ఉంటుంది? తనకు కళ్ళు నెత్తికెక్కా యనుకుంటుందా? అలా జరగడానికి అవకాశం లేదే. అప్టరాల్ తనో ఎల్డీసీ. పైగా అందమైనవాడు కాదు. అందుచేత తనకు కళ్ళు నెత్తికెక్కడానికి అవకాశం లేదే! ప్చ్! ఏమనుకుని ఉంటుందో? తన అంత అందగత్తె ఉంటున్న ఇంట్లో నాలాంటి సరిగ్గా చూసుకు నడవలేనివా ళ్ళుండకూడదు అనుకుంటుందా? అసలు తను ఈ ఇంట్లో గదిలో అద్దె కుండడమే పొరపాటు. ఇపు డెన్ని అనుకుని ఏం లాభం? ఆ అమ్మాయి తనని గురించి చాలా హీనంగా ఊహించు కుంటుంది. ఛీ! అసమర్థుడు! చాతకాని చవట! శేఖరానికి కళ్ళలో నీళ్ళు తిరి

ఒకసారి క్లాసులో ఫస్టు మార్కు వచ్చింది అతగాడికి "ఏరా, నాకంటే ఎక్కువ మార్కులు తెచ్చుకుంటా వన్న మాట? ఏం, కళ్ళు నెత్తి కెక్కాయా?" అని ప్రెసిడెంటు గా రబ్బాయి, వాడి స్నేహితులు పచ్చడిచేసి పారేశారు. దానితో "నా కెప్పుడూ ఫస్టుమార్కివ్వద్దు, మాస్టారూ! అని ఏడిచాడు. ఇక తల్లి ఏమో—"ఆఁ వచ్చిందిలే సంబడం" అంది. అతడు అసమర్థుడు కాక మరేమౌతాడు?

గాయి. నిజంగా తనో చవట అను కుంటుందా ఆ అమ్మాయి అనుకున్నాడు. ఏమో! ఎందు కనుకోదు? తనేమో వాళ్ళ కాలేజీ బ్యూటీ అని పేరు పొందింది గదా! ఎంతయినా గర్వం కొద్దీ ఏమయినా అనుకుంటుంది. పోనీ అనుకుంటే అనుకోనీ, తనకేం? అమ్మో! ఆ అమ్మాయి అనుకోవడంతోనే ఊరుకుంటుందా? వాళ్ళ స్నేహితులకు చెప్తుందా, మా ఇంట్లో ఓ దద్దమ్మ ఉన్నాడని. అన్నను, చెపుతుంది. అంతేకాదు, ఇంటికి తీసుకువచ్చి చూపిస్తుంది. వాళ్ళంతా తన్ను జూలో జంతువుని చూసినట్టు చూస్తారు. అపుడు తనకు బ్రతకడమే అసహ్యంవేస్తుంది! అసలు, తనెందు కసలు బ్రతకాలి? తన కెవరూ లేరుగా? తను ఎవ్వరి కోసం బ్రతకడం? తనకోసమా? కాదా! తనో ఎల్డీసినని, అందవికారి నని ఆ అమ్మాయి కంత అలుసా? అబ్బా! నొప్పి విపరీతంగా ఉంది. ఇవాళ ఆఫీసుకి వెళ్ళడం పడదేమో. వెళ్ళకపోతే వెళ్ళను. అసలు ఆఫీసుకే వెళ్ళను? తనెందుకు వెళ్ళాలి? హుఁ! తనసలు బ్రతకడం వృథా! తనగురించి లోకంలో బాధపడే దెవరూ లేరు:— తన వల్ల లోకానికి ఒరిగే దేదీ లేదు. తనో ఏకాకి. తన్ని ఒంటి పిల్లి అంటూండా అమ్మాయి. హే! భగవాన్! నన్నెందుకు పుట్టించావు? అసలు నన్నే ఉద్దేశ్యంతో, నా వల్ల ఏం జరుగుతుందని పుట్టించావు?

శేఖరానికి తిరుగుతున్న కళ్ళతో బాటు గతం ఒక్కసారి మెదిలింది.

• • •

"ఏరా, శేఖరం, ఎక్కడ చచ్చావురా?" సుభద్రమ్మ చేతి సంచీతో బయటికి వచ్చింది. శేఖరం పెరట్లో జామిచెట్టు దగ్గిర కూచుని ఏడుస్తూ ఉండడం చూసింది.

"ఏరా? చచ్చువెధవా? ఇక్కడేం చేస్తున్నావురా?"

శేఖరం వెక్కివెక్కి ఏడుస్తూ జవాబివ్వలేదు.

"ఎందుకురా ఏడుస్తున్నావు?"

శేఖరం తల ఊపుతూ ఏడుస్తున్నాడు.


"ఒరేయ్, చెబుతావా, చెప్పవా? ఎందు కేడుస్తున్నావు!" సుభద్రమ్మ అసహనంగా అరిచింది.

శేఖరం ఇంకా ఏడుస్తున్నాడు. అమ్మ కెలా చెప్పడం ఇవాళ స్కూల్లో ఆటల పోటీలు జరిగాయని, అందులో తను పాల్గొన్న టీము ఓడిపోయిందని, దానికి తన ఆట చాతకానితనమేనని అందరూ ఈసడించుకున్నారని ఎలా చెప్పడం? పది పైసలు తగలేసి ఆటల పోటీలో పాల్గొని ఆడ్డం చేతకాక దండుగ పెట్టుకు వస్తావా? అని నీవు చీల్చేయదూ! తనెప్పుడూ అంతే. చిన్నప్పటినించీ ఏ ఆట ఆడినా తనున్న వైపు పార్టీ ఎప్పుడూ ఓడిపోతుంది. అంతా తనే దానికి కారణం అని అంటారు. తనే పని ముట్టుకుంటే ఆ పని జరగదని, తనది 'పాడు చెయ్యి!' అని అందరూ అసహ్యించుకుంటారు. 'ఏపని చేసుకు రమ్మన్నా సరిగ్గా చేసుకు రావేరా, దరిద్రుడా!' అంటుం దమ్మ. "నూనె తెమ్మంటే నూనె ఒలకబోసుకువస్తావు. బియ్యం తెమ్మంటే బియ్యం సగం వంపేసుకు వస్తావు. కూరగాయలు తెమ్మంటే పుచ్చులు, అడుగు బడుగువి తెస్తావు. నువ్వెందుకు పనికొస్తావురా, శేఖరం?" అమ్మ ఒక్కొక్క రోజు ఒక్కొక్క తిట్టు తిడుతూ ఉంటే తనంత అసమర్థుడీ లోకంలో ఉండడని తన మనసులో స్థిరపడిపోతూంది.

శేఖరంగాణ్ణి మా జట్టులో చేర్చుకోమంటే మా జట్టులో చేర్చుకోం అని అంతా తన్ని దూరంగా ఉంచుతారు. ఎపుడైనా దయతలిచి రామశాస్త్రి మాత్రం తన్ని పులుసులో ముక్క కింద ఉంచి ఆడించుతాడు! (ఏడిపించుతాడు!) బిళ్ళంగోడీలో ఎపుడూ తనే పులుసు పోయవలసి వచ్చేది. ఇంక గోళీలాటలో వేలెడు దూరంలో ఉన్న కాయనే తను కొట్టలేడు, తనెందుకు పనికివస్తాడు? అమ్మ కూడా

ఒకసారి తనకు క్లాసులో ఫస్టు మార్కు వచ్చింది. అది తెలియగానే తనకు ఆనందం కంటె ఆశ్చర్యం ఎక్కువగా వేసింది. ఆ రోజు ఆశీర్వాదం మాస్టారు తన్ని తెగ మెచ్చుకున్నారు. అప్పటినించీ ఆయనకి తనంటే ఎంతో గురి ఏర్పడింది. కానీ తను ఇంటికి వస్తూంటే మోహన్, వాడి స్నేహితులు అటకాయించారు.

"ఏరా! శేఖరం! నా కంటే ఎక్కువ మార్కులు తెచ్చుకుంటా వన్న మాట! ఏం! కళ్ళు నెత్తికెక్కాయా?" అన్నాడు మోహన్. వాడు ప్రెసిడెంటుగా రబ్బాయి. అందుచేత వాడికే ఫస్టు మార్కు లిచ్చేవా రందరు మాస్టార్లు. కానీ ఆశీర్వాదం మాస్టారు 'ఎవరికీ జడిసేవాడు కాదు. నిజంగా బాగా




చిత్రం—ఆర్. ఎస్. వి. సుందర్ (హైదరాబాదు-20)

తనెప్పుడూ ఎందుకూ పనికిరాని వెధవ అని చెప్తూ ఉంటుంది.

"ఒరేయ్, చచ్చువెధవా! ఎక్కడ తగులడ్డావురా! అన్నానికి చావు" అని పిలవడమేగానీ, "శేఖరం, అన్నం తిందువుగానీ రామ్మా!" అని అమ్మ పిలవడం తనెరుగడు. తను పుట్టిన కొద్ది రోజులకే నాన్న తాగి కారు నడపడం మూలాన ప్రమాదం జరిగి చచ్చిపోయాడు. అందుచేత తనది ముదనష్టపు జాతకం అని అమ్మ తన్నెప్పుడూ తిట్టడమే నేర్చుకొంది. నాన్న ఉన్న రోజుల్లో తన్ని బాగా చూసేది కానీ ఇపుడు మాత్రం తను బ్రతికి ఉండడం తన కడ్డం అన్నట్టు చూస్తూంది!

రాసేవాళ్ళకే ఆయన మార్కు లిస్తారు.

"ఏరా! మాట్లాడవేం?"

"ఎందుకు మాట్లాడతాడురా! నాలుగు తంతే చెపుతాడు."

"అమ్మా!" శేఖరం కింద పడ్డాడు. మోహన్ వాళ్ళ స్నేహితులు తనని ఆ రోజు పచ్చడిచేసి వదిలిపెట్టారు.

"ఎపుడేనా నా కంటే ఎక్కువ మార్కులు తెచ్చుకుంటావా?" అన్నాడు మోహన్.

"తెచ్చుకోమురా! నన్నింక కొట్ట కండిరా!"

మోహన్ స్నేహితుడు, "ఒరేయ్! మాస్టారు వస్తున్నారురా!" అన్నాడు. అంతా పారిపోయారు.

ఆశీర్వాదం మాస్టారు శేఖరాన్ని చూసి, మెల్లిగా లేవనెత్తి, "నేనంతా చూశాను, శేఖరం" అన్నారు కళ్లు ఒత్తుకుంటూ.

"మాస్టారూ, నా కెపుడూ ఫస్టు మార్కివ్వద్దు, మాస్టారూ, నాకివ్వద్దు.. మాస్టారూ ... ఇవ్వద్దు. నేను దానికి తగిన వాణ్ని కాదు, మాస్టారూ." వెక్కి వెక్కి ఏడుస్తూ మాస్టారికి దణ్ణం పెట్టాడు.

తనకు ఫస్టు మార్కు వస్తే, అమ్మ "ఆఁ! వచ్చిందిలే సంబడం!" అందేగాని తన్ని ఉత్సాహపరచలేదు.

అప్పటినించీ తన శ్రేయస్సు కోరి ఆశీర్వాదం మాస్టారు తనకి ఫస్టు మార్కు లిచ్చేవారు కారు. తన అసమర్థత, అనర్హత, అశక్తత — తను ప్రతి విషయంలోనూ నిరూపించుకున్నాడు. తను కష్టపడి చదివితే లాభం లేదని తెలుసుకున్నాడు.

తన అసమర్థతని నిరూపించేది మరొకటుంది. అదే తనకు ఈత రాకపోవటం! కుర్రాళ్లందరూ ఊరి చివర ఉన్న చెరువు దగ్గిరికి వెళ్లి ఈత కొట్టేవాళ్లు. తనూ వెళ్లేవాడు. గట్టుమీద నిలబడి వాళ్లకేసి ఆశగా, దీనముఖంతో చూసేవాడు. వాళ్లంతా నీటిలోనా, పైనా సరదాగా దొంగాట ఆడేవారు.

"ఒరే, నేనూ ఆడతానురా!" అంటే, "నీకేం ఈత వచ్చురా ఈ ఆట ఆడటానికి?" అని వెటకారం చేసేవారు. తన్ని "ఉడుకుడుకు బూరి!" అని మరీ ఏడిపించేవాళ్లు.

ఒకసారి రామశాస్త్రి, మోహన్ తనకు ఈత నేర్పుతామని చెప్పి, చెరువు మధ్యకు తీసుకువెళ్లి వదిలేసి, ఈదుకుంటూ పోయారు. తను గిలగిలా కొట్టుకు నీళ్లు మింగుతూ ఉంటే, అదే సమయంలో అక్కడికి వచ్చిన ఆశీర్వాదం మాస్టారు తన్ని రక్షించారు.

రామాలయంలో రోజూ అర్చన జరిగేది. తను రోజూ వెళ్లి గుడికి ప్రదక్షిణంచేసి, దేవుడికి దణ్ణం పెట్టేవాడు. పూజారి తనకు ఇచ్చే కొబ్బరి ముక్కల కోసం ఆగేవాడు. కానీ, ఆ పూజారి తన కొడుకు రామశాస్త్రికే ఇచ్చేవాడు. రామశాస్త్రి తన్నేడిపిస్తూ, ఎంగిలి ముక్కలు విసిరేవాడు. తను ఏడుస్తూ ఇంటికి వచ్చేవాడు.

తనని నీచంగా చూసే లోకం అంటే తనకు ఎందుకో భయం, పిరికితనం ఆవేశించాయి. తన్ని పట్టి పనికిమాలిన వెధవగా చిత్రించిన ఈ లోకం చాకచక్యాన్ని మెచ్చుకొనేవాడు.

ఆ రోజు అమ్మ తనకు రెండు రూపాయ లిచ్చి, సరుకులు తెమ్మని చెప్పింది. తను పుబ్బిపెట్టి కొట్టుకు బయలుదేరాడు సంచీతో. మధ్య దారిలో గారడీ సాయిబు కనిపించాడు. అంతా వాడి చుట్టూ మూగారు. తనకు గారడీ అంటే బలే సరదా! తనూ గుంపులో జొరబడి చూడడం మొదలుపెట్టాడు.

"పలకవే, కొండనాగు! ఏమన్నావ్? ఒక ధైర్యం ఉన్న అబ్బాయి కావాలా! ఆఁ! చూడండి. ఇప్పుడు మీలో ధైర్యం ఉన్న కుర్రాడెవడైనా రండి. మజాకా చూపిస్తాం! హేయ్! జగద్గురూ! ఆదేశించు! ఏమో, మీలో ఎవరికీ ధైర్యం లేదా?" అని డప్పు వాయించాడు.

తను అందరికేసి చూశాడు. అక్కడ మోహన్, రామశాస్త్రి కూడా ఉన్నారు. వాళ్లు చాలా ధైర్యస్థులే. ఎందుకు ముందుకు రావటం లేదో అర్థం కావటం లేదు.

సాయిబు డప్పు వాయిస్తూ, "త్వరగా రావాలా! బిడ్డా! నువ్వొస్తావా! నువ్వు? ...నువ్వు?...రావా? ...అబ్బే!" అంటున్నాడు. అంతా వాడికేసి ఉత్సాహంగా చూస్తున్నారు. ఎవరూ రారేమో!

తను వెళితే? అమ్మో! కాదు తను వెళ్లాలి. ఎప్పుడూ తనను పిరికి వెధవ అని ఏడిపించే మోహన్, రామశాస్త్రి ఆశ్చర్యపోవాలి. తనలో ఏదో ఉద్రేకం వచ్చింది.

"నేను వస్తా" అంటూ వెళ్లాడు.


"శభాష్! బిడ్డా! శభాష్! నువ్వురా ధైర్యం ఉన్న చిన్నోడివి. ఆ సంచి అక్కడ పెట్టి ఇలా పడుండుమురా!" అన్నాడు సాయిబు. తను చెప్పినట్లు చేశాడు. సాయిబు తనపై నిండుగా తెల్ల గుడ్డ కప్పాడు.

"చూడండీ! అంతా చూడండి! మజా అంతా ఇపుడే ఉన్నాది. ఈ బిడ్డణ్ణి ఈ కత్తితో రెండు ముక్కలు చేసి మీ అందరి ఎదుట చూపిస్తాను" అన్నాడు.

"అబ్బా! నిజంగా!" అన్నారు.

"అమ్మో! నన్ను నరుకుతావా?" తను గాభరాగా లేచాడు.

"అరే బిడ్డా! భయ మెందుకురా! నిన్ను తిరిగి బ్రతికిస్తానురా!"



పాపం!
చిత్రం—ఎస్. ఎస్. నారాయణ
(తిరుపతి)

"వద్దు! నన్ను చంపవద్దు!" అంటూ దుప్పటి తీసివేశాడు.

"ఆగరా, డింభకా!" అంటూ సాయిబు తన చొక్కా పట్టుకున్నాడు. రెండు క్షణాలాగి, "సరే, పోరా!" అన్నాడు. తను వంచి వుప్పుకుని మల్లిసెట్టి కొట్టుకు పరుగెత్తుకెళ్ళాడు.

"ఒరేయ్, నాగన్నా! మల్లద్రమ్మ కొడుకు వచ్చాడు. పప్పు కట్టరా, తింటాడు" అన్నాడు మల్లిసెట్టి.

ఎపుడూ తన్ని మల్లిసెట్టి బీడి నుష్టి మచ్చిక చేసుకుంటాడని మోహన్ అనగా విన్నాడు. అందుకే తను ఏమీ మల్లిసెట్టి దగ్గర తీసుకోడు. అయినా బలవంతంగా తినిపిస్తాడు సెట్టి.

పొట్లాం కట్టించాక, డబ్బు కోసం జేబులో చెయ్యి పెట్టి కెవ్వుమన్నాడు. జేబులో రెండు రూపాయల నోటు లేదు. తనకి ఏడుపు వచ్చింది.

"ఏమయింది, బాబూ!" అన్నాడు మల్లిసెట్టి.

"డబ్బులు పోయాయి, సెట్టీ!" అన్నాడు.

"పోన్లే! సరుకులు తీసుకువెళ్ళు! తరవాత ..."

"అమ్మో! వద్దు. వద్దు! అమ్మ చంపేస్తుంది." తను దారిలో పారేసుకున్న చోటుకి పరుగెత్తాడు. అక్కడ స్థలం ఖాళీగా ఉంది. ఏడుపు వచ్చింది. ఇప్పుడెలాగ? ఇంటికి వెళితే అమ్మ చంపేస్తుంది. డబ్బులు పోయాయంటే అమ్మ నమ్మదు. పైగా డబ్బులు ఖర్చుపెట్టేశానని కొడుతుంది. ఎలాగ! భగవంతుడా! ఆయాసంగా పరుగెడుతూ రామాలయం చేరుకున్నాడు. రాముడికి దండం పెట్టి, "రెండు రూపాయలు మళ్లా దొరికితే రెండు కొబ్బరి కాయలు కొడతాను, స్వామీ!" అన్నాడు. మళ్లా గారడీ జరిగిన స్థలం అంతా వెదికాడు. ఏడుపు ముఖంతో మళ్లా రామాలయానికి వచ్చాడు.

"ఒరేయ్, శేఖరం!" అమ్మ గొంతు.

"దొంగ వెధవా? రెండు రూపాయలు ఖర్చుపెట్టి, సెట్టిగారిని సరుకులు ఊరికే ఇమ్మంటావా? దరిద్రపు వెధవ! నా కడుపున చెడ పుట్టావురా!"

ఆ రోజు అమ్మ కొట్టినన్ని దెబ్బలు ఎన్నడూ కొట్టలేదు. ఆ సెట్టి దగ్గర తను సరుకులు తీసుకోకపోవడం వల్ల, ఆ సెట్టి అలా చెప్పి ఉన్న మాట.

"అమ్మా! నేను ఖర్చుపెట్టలేదే! బైస్కోపు చూడలేదే!" అమ్మ కాళ్ళు పట్టుకుని బ్రతిమాలసాగాడు.

"ఆరేయ్, నిన్ను చంపుతానురా, ఇవాళ."

"ఊరుకో, మల్లద్రమ్మా!..." పొరుగింటి రత్తమ్మ అంది.

"నిన్ను ఇలా కాదే!" అంటూ అమ్మ మూల ఉన్న చీపురుకట్ట తీసింది.

"నిన్ను . . ."

అమ్మ కెవ్వుమంది.


"చంపండి! చంపండి!" రత్తమ్మ మొగుడు కర్రతో వచ్చాడు. నల్లత్రాచు అమ్మని కాటేసి తప్పించుకుంది.

"అయ్యో! నాకు సీటు రాదు, మాస్టారూ!"

"నీ క్కాకపోతే ఎవరికి వస్తుందోయ్. అప్లై చెయ్యి" అన్నారు మాస్టారు.

మాస్టారి బలవంతంపై అప్లయి చేశాడు. తనకు సీటు రాదని తెలుసు. తనలాంటి అసమర్థుడికెలా వస్తుంది సీటు, మాస్టారి పిచ్చిగానీ!

కానీ సీటు వచ్చిందని తెలియగానే మాస్టారెంత ఆనందించారో తనంత కుంగిపోయాడు. భగవంతుడు నిర్దయుడు. తనలాంటివాళ్ల ఆట పట్టించాలని చూస్తాడు. "నా వల్ల అంత గొప్ప చదువు అభ్యసించడం జరుగుతుందా? నే నందు కర్హుడనా!




చిత్రం—మధావ (హైదరాబాదు—36)

తన నెప్పుడూ శ్రద్ధగా చూడని అమ్మ, "ఒరేయ్, శేఖరం!" అంటూ వచ్చిపోయింది.

"మాస్టారూ ... అమ్మ చచ్చిపోయింది" అన్నాడు తను ఏడుస్తూ.

"ఊరుకో, శేఖరం. మీ అమ్మ కూడా అందరిలాగే మనిషి." ఓదార్చారు ఆశీర్వాదం మాస్టారు.

తను వారాలు చేసుకుని బ్రతకడం మొదలుపెట్టాడు. ఆశీర్వాదం మాస్టారింట్లో ఒక గది ఇచ్చారు తను ఉండడానికి.

తనలాగే ఇంటరు చదివి ఫస్టున పాసయ్యాడు.

"శేఖరం, ఏం చేస్తావు?" అడిగారు మాస్టారు.

"ఏదో ఉద్యోగం ..."

"ఛ! ఉద్యోగం ఏం ఖర్మ! మెడిసిన్ చదువు."

న్నాను కేటిస్తావు? నా వల్ల లోకానికేమాత్రం ఉపకారం జరగ పోదు. నిండుప్రాణాలకి ఎవరు [illegible]ంది. అమ్మో! నేను మెడిసిన్ చదవను. నా వల్ల కాదు."

"ఛీ! నువ్వింత అసమర్థుడ ననుకోలేదు, శేఖరం! అయిష్టానికీ, కాని దానికీ నీమీద అపనిందలు వేసుకుంటావు. ఏ పనీ నీ వల్ల జరగదంటావు! ఇలా అనుకుంటే నువ్వెందుకు పనికి వస్తావు ..." ఆ రోజు...తను మెడిసిన్ చదవనన్న రోజు...మాస్టారు ఉగ్రులయ్యారు.

"లేదు, మాస్టారూ! నా వల్లకాదు." శేఖరం ఏడ్చినంత పని చేశాడు.

"ఛీ! నీవంటివాణ్ణి నే నెక్కడా చూడలేదు." మాస్టారు తన జీవితం నుండి నిష్క్రమించారు.

తను మెల్లిగా ఒక గుమాస్తా ఉద్యోగం సంపాదించాడు. కానీ, దానికి కూడా తనకు సమర్థత లేదు. ఆఫీసరెప్పుడూ తను తప్పులు రాస్తాడని తిడతాడు. తన కిచ్చే జీతం దండగంటాడు. తనకంటే ప్యూన్ను బాగా పనిచేస్తాడంటాడు. మిగతా గుమాస్తాలు కూడా తన్ని వెటకారం చేస్తారు. తను చేసిన తప్పులకు, ఇంకొకళ్ళు చేసిన తప్పులకి తనే తిట్లు తింటూంటాడు.

* * *

సుగుణ—అంటే శేఖరం అద్దెకుంటున్న ఇంటి వారమ్మాయి.—తెరిచిన పుస్తకం అలాగే పట్టుకుని, దిగులుగా కూర్చుంది.

'పాపం! అతను కాలుజారి పడ్డాడు. ఎలా ఉన్నాడో ఏమో!' అని ఆరాటపడుతూంది. తను వంటింట్లో అలికిడయితే వచ్చింది. అతనికి ఆడపిల్లల్ని చూస్తే అసలే ఖంగారు. తనను చూడగానే కాలుజారి పడ్డాడు. తన్నుగురించి ఏమనుకున్నాడో? అతని కెవరూ లేరట! పాపం, అతనే వంట వండుకుంటాడు. ఇవాళ ప్రొద్దుటినించీ గదిలోంచి బయటికి వచ్చినట్లు లేదు. అసలు అన్నం తిన్నాడో, లేదో? అతన్ని చూస్తే ఎందుకో జాలి వేస్తుంది. తనవల్ల అతనికి దెబ్బ తగిలింది. పోనీ వెళ్లి క్షమాపణ అడిగితే? బాగుంటుందా? ఏమో! ఏమనుకుంటాడో? ఏమనుకుంటాడు! మేనర్లెస్‌గా మగవాళ్ళు నీళ్ళు పోసుకుంటూంటే వచ్చి చూసిందనుకుంటాడా? ఏమో! పోనీ, వెళ్లి కనుక్కుంటే?

సుగుణ అమృతాంజనం డబ్బా తీసుకుని అతని గదిలోకి వెళ్లింది.

శేఖరం ఆమెను చూసి, 'తన్ను అవమానించడానికి వచ్చింది, రాక్షసి! ఏమిటదీ, చేతిలో? అమృతాంజనం డబ్బా! ఎగతాళి చేయడానికి వచ్చింది' అనుకున్నాడు.

"ఏమండీ! మీ కింకా సంతృప్తి కలగలేదా! నేను కాలుజారి బాధపడుతూంటే నన్నవమానం చేయదలుచుకుంటారా! మీ రేమైనా సంస్కారవంతులేనా! ఇది మీకు న్యాయమా!" అరిచాడు శేఖరం. సుగుణ బిత్తరపోయింది.

* * *

మరునాడు అతని గది ఊడవడానికి వెళ్లిన పనిమనిషి, "శేఖరం బాబుగారి గది ఖాళీగా ఉందమ్మగారూ!" అంటూ వచ్చింది. సుగుణ నిర్లిప్తంగా ఊరుకుంది. ★